
www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 18 | జనవరి | 2026 | పేజీలు: 08


# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

**నల్గొండ అభివృద్ధికి రూ.2 వేల కోట్లు ఖర్చు**

**మరో రూ.2వేల కోట్లు తెచ్చేందుకు రెడీ**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** నల్గొండ మున్సిపాలిటీ నగరపాలక సంస్థగా మారినందున నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సుమారు 18.7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ..మిగతా 2లో



# విజ్ఞతతోనే పరిపూర్ణత

**సంస్కారవంత విద్యతోనే సంపూర్ణ విజయం**

**సమాజం పట్ల అవగాహన ఉండాలి**

**తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు**

**ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఇంటరాక్షన్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** సంస్కారం, సమాజం పట్ల అవగాహన, బాధ్యత కల్గిన విద్యా బోధనే విద్యార్థులను విజయతీరాలకు చేరుస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు.మహబూబ్‌నగర్‌లో నూతనంగా నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ క్యాంపస్ భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల ..మిగతా 2లో



# ఐక్యతతోనే లక్ష్య సాధన

**రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం**

**బహుజనుల ముద్దుబిడ్డ తీన్మార్ మల్లన్న**

**ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు**

**అంబరాన్నంటిన బర్త్ డే సంబరాలు**

**రక్తదానం చేసిన టీఆర్పి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**

4




### పారదర్శకంగా మున్సిపల్

# వార్డుల రిజర్వేషన్

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ..మిగతా 2లో



# అప్రమత్తతతోనే ప్రమాదాలకు చెక్

**బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల కట్టడికి పకడ్బందీ చర్యలు**

**గతేడాదితో పోల్చితే తగ్గిన మరణాలు**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్ :** కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో జిల్లాలో రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## పారదర్శకంగా మున్సిపల్ వార్డుల రిజర్వేషన్



**మొదటి పేజీ తరువాయి...**

సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు డెడికేషన్ కమిషన్ కేటాయింపు ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలకు కేటాయించిన వార్డులను లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళలకు 50 శాతం సీట్లను మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే ప్రమాదాలకు చెక్



**మొదటి పేజీ తరువాయి...**

సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రోడ్డు ప్రమాదంలో మరణాల సంఖ్య తగ్గిందని, గత సంవత్సరం లో రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి సంఖ్య 204, ఉండగా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల వలన 174 మంది మాత్రమే చనిపోవడం జరిగిందన్నారు. యాక్సిడెంట్ రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు. జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి వాటి పై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా రక్షణ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ సమావేశాల్లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏఎస్పీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత, ఆర్ టి ఏ నర్సింహా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞతతోనే పరిపూర్ణత

**మొదటి పేజీ తరువాయి...**




భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "మన సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు.. మాతృదేవోభవ, పితృదేవోభవ అన్నదే మన తొలి పాఠం. అమ్మ ప్రేమలో ఆప్యాయత కనిపిస్తే, నాన్న ప్రేమ మౌనంగా ఉంటూనే మనల్ని ఉన్నత శిఖరాలకు నడిపిస్తుంది. తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం.. ఈ రెండూ కలిస్తేనే విజయం మీ సొంతమవుతుంది."అని మంత్రి పేర్కొన్నారు.

**ఐఏఎస్ కావడమే లక్ష్యం**

ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి అనే ఐఐఐటీ విద్యార్థి మాట్లాడుతూ.. తనకు ఐఏఎస్ అధికారి కావడం లక్ష్యమని, జిల్లా వెనుకబాటుతనాన్ని పారద్రోలడమే తమ బాధ్యత అని తెలిపాడు. మీ జీవితంలో స్ఫూర్తి ఎవరని మంత్రిని ప్రశ్నించగా.. మంత్రి బదులిస్తూ "తల్లిదండ్రులు, గురువులే నా స్ఫూర్తి. కేవలం పుస్తక జ్ఞానమే కాదు.. విజ్ఞత సంస్కారం కలిగినప్పుడే విద్యార్థి పరిపూర్ణుడవుతాడు. సమాజంలో మీరు ఒక భాగం, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత మీపై ఉంది" అని మంత్రి సమాధానం ఇచ్చారు.

**అమ్మాయిల చదువుకే పెద్దపీట..**

అనంతరం శ్రీవిద్య అనే విద్యార్థిని మాట్లాడుతూ.. తాను యూపీఎస్సీ ఎగ్జామ్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐఏఎస్ అవుతానని ఆత్మవిశ్వాసంతో చెప్పింది. మంత్రి స్పందిస్తూ "చదువులో, నాయకత్వ లక్షణాల్లో అమ్మాయిలే ముందుంటున్నారు. మన ముఖ్యమంత్రికి కూడా ఆడపిల్లల చదువంటేనే ఎక్కువ మక్కువ" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బాలికల విద్య కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడిన తీరు, ఆమె కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**వేదికపైనే రియల్ ఇన్‌స్పిరేషన్**

ఐఏఎస్ కావాలన్న విద్యార్థుల లక్ష్యాలకు మంత్రి అక్కడికక్కడే స్ఫూర్తిని నింపారు. వేదికపై ఉన్న విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, మహిళా ఐపీఎస్ అధికారినిని విద్యార్థులకు చూపిస్తూ.. "మీరు కోరుకున్న లక్ష్యానికి ప్రతీకలు ఇక్కడే ఉన్నారు. యోగితా రాణా కశ్మీర్ నుంచి వచ్చి ఇక్కడ సేవలందిస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోండి" అని వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. ముగ్గురు అధికారిణులతో మాట్లాడించి, విద్యార్థిణులు ఇన్‌స్పైర్ అయ్యేలా చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. అనంతరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణాభివృద్ధికి ఇప్పటివరకే సుమారు రెండువేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అమృత్-2 కింద 216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన ఎస్ టి పి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అలాగే 56 కోట్ల 75 లక్షలతో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరిచేందుకు కొత్తగా 12 ట్యాంకులు, తాగునీటి పైప్లైన్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని, 53 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, 109 కోట్ల రూపాయలతో ఎస్ డిఎఫ్ నిధులతో వరద కాలువల నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి పనులు, అంతర్గత రహదారుల పనులు కొనసాగుతున్నాయని ,మరో 14 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో బస్టాండ్ నుండి మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం వరకు బిటి రోడ్డు పనులు జరుగుతున్నాయని, 18 కోట్ల టీయూఎఫ్ ఐ డి సి నిధులతో డిఈఓ ఆఫీస్ నుంచి మిర్యాలగూడ రోడ్డు వరకు, 545 కోట్లతో బైపాస్, 565 పానగల్ చాయ సోమేశ్వర దేవాలయం నుండి ఎస్ ఎల్ బి సి కాలనీ వరకు రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 260 కోట్ల ఆర్అండ్ బి నిధులతో ఎస్ఎల్బీసీ మెడికల్ కాలేజ్ నుండి అద్దంకి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టామని, అలాగే పట్టణంలో ఐదు సబ్ స్టేషన్లు మంజూరు చేయించడం జరిగిందని, ఇటీవల నాలుగు సబ్ స్టేషన్ ల శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. నల్గొండ నుండి మునుగోడు రోడ్డు, ధర్వేశిపురం రోడ్డు,ముశ్రం పల్లి రోడ్డు డబుల్ రోడ్ 100 కోట్ల రూపాయలతో పనులు 70 శాతం పూర్తి చేయడం జరిగిందని, నల్గొండ నుండి గుండపల్లి, కురంపల్లి వరకు 60 కోట్ల రూపాయల రోడ్డు పనులు 70% పూర్తయిందని చెప్పారు. 25 కోట్ల నాక్ బిల్డింగ్ 90% పూర్తి చేయడం జరిగిందని, 40 కోట్లతో నర్సింగ్ కాలేజీ శంకుస్థాపన చేశామని, సంవత్సర కాలంలోనే క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభించామని, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు ఎస్ ఎల్ బి సి వద్ద పురోగతిలో ఉన్నాయని, 250 కోట్ల రూపాయలతో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కొత్త బిల్డింగ్ లతో పాటు, కొత్త కోర్సులు బి ఫార్మసీ ,ఎల్ఎల్బి తీసుకువచ్చామని, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సెట్విన్ స్థాపించామని ,24 గంటలు నల్గొండ కార్పొరేషన్ లో ప్రతిరోజు కృష్ణానీటిని సరఫరా చేసేందుకు 125 కోట్ల డిపిఆర్ తో ప్రభుత్వ మంజూరుకు పంపించామని, అలాగే 140 కోట్ల రూపాయలతో లతీఫ్ సబ్ దర్గా, బ్రహ్మంగారి గుట్టకు ఘాట్ రోడ్ మంజూరు చేసి పనులుకొనసాగుతున్నాయని, మార్చి లోపు ఈ పనులు పూర్తవుతాయని తెలిపారు. నాలుగు కోట్ల ఎన్సిఏపీ నిధులతో పట్టణంలో పార్కుల అభివృద్ధి, మీడియన్ ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, కోటి 43 లక్షలతో మాన్యంచెల్క అర్బన్ ప్రైమరీ సెంటర్ కు నూతన భవనం నిర్మిస్తున్నామని, పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు కోటి రూపాయలతో ఎన్ హెచ్ ఎం నిధులతో ఫుడ్ స్ట్రీట్ అభివృద్ధి చేయడం జరిగిందని, మున్సిపాలిటీలోని సాధారణ నిధుల ద్వారా 55 కోట్లతో వివిధ పనులు చేసామని, 15వ ఆర్థిక సంఘం కింద రెండు కోట్ల 24 లక్షలతో మున్సిపాలిటీకి అవసరమైన జెసిబిలు, ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, కోటి 30 లక్షల సబ్ ప్లాన్ ద్వారా పట్టణంలో 16 వార్డులలో పనులు మొదలుపెట్టామని, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఐదు కోట్ల రూపాయలతో లాప్రోస్కోపిక్, చిన్నపిల్లల వర్మర్ కోసం వసతులు కల్పించామని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో 10 కోట్ల రూపాయలతో బొట్టుగూడ ప్రైమరీ పాఠశాలను, హైస్కూల్

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో డిజిటల్ క్లాస్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



నల్గొండ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ అయినందున కేంద్రం ద్వారా నేరుగా నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల పట్టణ ప్రజలు సామరస్యంతో పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేలన్నదే తన ధ్యేయమని, హైదరాబాద్ కు సమాంతరంగా నల్గొండను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పట్టణంలోని వీటి కాలనీ, చింతల్ పార్క్, దేవరకొండ రోడ్డు, సావర్కర్ నగర్, పాలిటెక్నిక్, తదితర ప్రాంతాలలో 18 కోట్ల 70 లక్షలతో చేపట్టనున్న పార్కులు, రహదారులు, బిటి రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్లు, తాగునీటి సరఫరా తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రజారోగ్య సంస్థ సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ పరుశురాం, ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

# గురుకులంతో నాణ్యమైన విద్య

**ప్రతిష్టాత్మకంగా గురుకుల భవనం**

**రూ.200 కోట్లతో సకల వసతులు**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పరిశీలించారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండలం బెండార గ్రామంలో గల ప్రభుత్వ స్థలాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కొరకు పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతుందని తెలిపారు. గురుకులంలో విశాలమైన గదులు, పాఠశాల భవనాలు, క్రీడాస్థలం ఏర్పాటుకు సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉంటుందని, సర్వే అధికారులు, టి జి ఈ డబ్ల్యు ఐడిసి అధికారులు వెంటనే స్థలానికి హద్దులు నిర్ధారించి చదును చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, సాంకేతికత, నైపుణ్యతతో కూడిన శిక్షణ లభిస్తుందని తెలిపారు. భవన నిర్మాణాలు చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, వాంకిడి మండలాల తహసిల్దార్లు రియాజ్ అలీ, కవిత, వాంకిడి సర్వేయర్ పుల్లం రామకృష్ణ, టి జి ఈ డబ్ల్యు ఐడిసి ఇంజనీర్ కిరణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా గృహ జ్యోతి పథకం అమలు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటితున్న సందర్భంగా ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు విజయవంతంగా గృహ జ్యోతి పథకం అమలు చేస్తూ రాష్ట్రంలోని దారిద్రరేఖకు దిగువనున్న 52 లక్షల 82, వేల 498 కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా 3,592 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చెల్లించినట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యుత్ శాఖకు చెల్లించిన బిల్లులు ప్రజలకు వారి పిల్లల వైద్యం, విద్య కోసం ఉపయోగించుకొని వారి అవసరాలు తీర్చుకునేటట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించే నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటికి సంక్షేమ పథకాల అమలుతీరును స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమారస్వామి స్థానిక నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** లాటరీ పద్దతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి మధిర ఏదులాపురం వైరా కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ ఎస్సీ బీసీ జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పద్మశ్రీ మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలి

**మల్లం మహేష్**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, అయితగోని విజయ్ కుమార్-టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల్లో భాగమైన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అమలు చేయాలని, నిరుద్యోగ భృతి 4000 తక్షణమే అందించాలని, నిరుద్యోగులకు వడ్డీ లేని రుణాలను ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, భగత్ సింగ్, సామ్రాట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ సభ డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి కట్ట ఆంజనేయులు అధ్యక్షతన జరిగినా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేష్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీల నెరవేర్చడంలో విఫలం అయిందని.ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి లాంటి అనేక మైనటువంటి హామీలు ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు.గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతోటి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి క్రీడా మైదానాలను చేసిందని,ఈ ప్రభుత్వం క్రీడా మైదానాలను పట్టించుకోకుండా గ్రామస్థాయి క్రీడాకారులకు ఇలాంటి క్రీడా వస్తువులు అందులో బాటలో లేకుండా గ్రామీణ క్రీడాకారులకు క్రీడలను దూరం చేసేటటువంటి నిర్లక్ష్యమైన ధోరణి ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని





విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులను కేటాయించి గ్రామాల్లోని యువతను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు,లో.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు చెప్పినట్టుగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి క్రీడల వైపుకు యువతను వెళ్లే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో యువత డ్రగ్స్, గంజాయి, మద్యం అనేక ఆసాంఘిక కార్యక్రమాల వైపు వెళుతున్నారని అలా వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం యువతను క్రీడల వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ, రాజ్యాంగం మీద విషం చిమ్ముతున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు, లేబర్ కోట్లకు వ్యతిరేకంగా యువకులు పెద్ద ఎత్తున పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.గ్రామాల్లో కొన్ని ప్రధానమైన సమస్యల పైన డివైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని. డివైఎఫ్ఐ చేసే పోరాటాలకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని కోరారు.యువజన సమస్యల మీదనే కాకుండా ప్రజా సమస్యల మీద కూడా డివైఎఫ్ఐ పనిచేస్తుందని తెలిపారు.అనంతరం క్రీస్తు శేషులు మేక కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా కుటుంబసభ్యుల సహకారంతో సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కమిటీ కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని గుర్తుచేసే వీర తెలంగాణ వీధి నాటకాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమ నాయకులు జీడిమెట్ల రవీందర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,పగిళ్ల మధు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, వనం సంపత్, కుక్కల బాలస్వామి, సింగపంగా నరేష్, కుక్కల మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, పిఎన్ఎమ్ డివిజన్ కార్యదర్శి చికూరి బిక్షం,బొందు ముత్యాలు, చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ, గోస్కొండ శ్రీకాంత్, భయ్యా సురేష్, చేకూరి అరుణ్ సాగర్, కుక్కల కార్తీక్, నారగోని పవన్, వరికుప్పల వినయ్, పగిళ్ల సాయి తేజ, సింగపంగా మధుకర్, సింగపంగా దినేష్, ప్రదీప్, శ్రీకాంత్, శిరస్సు నవీన్, బొందు అనిల్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
ఆదివారం | 18| జనవరి | 2026

## ట్రాన్స్ జెండర్లకు 100% సబ్సిడీతో పునరావాస పథకము కొరకు దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల ఆర్థిక పునరావాసం కోసం 100% సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వి విజేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన 8 మంది ట్రాంజెండర్లకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తారని 18 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండి జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపినారు వారి ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 పట్టణ ప్రాంతంలో 2,00,000 లోపు ఉండాలని ఆసక్తి గలవారు జిల్లా సంక్షేమ అధికారి వారి కార్యాలయంలో లభించు దరఖాస్తు ఫారం పొంది అవసరమైన పత్రాలతో జనవరి 25వ తారీకు లోపు కలెక్టరేట్లోని జిల్లా సంక్షేమ కార్యాలయం రూమ్ నెంబర్ ఎస్ 31 వివి పాలెం నందు సమర్పించాలని వారు సూచించారు గత ఐదేళ్లలో ఎలాంటి ప్రభుత్వ సబ్సిడీ పొందని వారికి సంబంధిత పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసిన జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** శనివారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోరిజర్వేషన్ ఖరారు ప్రక్రియని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులు, ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో 12 వార్డులు, చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డులు, పోచంపల్లి మున్సిపాలిటీలో 13 వార్డులు, మోత్కూరు మున్సిపాలిటీలో 12 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగింది. మున్సిపాలిటీ లకు సంబంధించి వార్డుల నిబంధనల రిజర్వేషన్ ప్రక్రియ ప్రకారం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్బంగా కలెక్టర్ హనుమంత రావు స్పష్టం చేసారు.

ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డివో లు, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే లక్ష్య సాధన

### రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

### బహుజనుల ముద్దుబిడ్డ తీన్మార్ మల్లన్న

### ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

### అంబరాన్నంటిన బర్త్ డే సంబరాలు

### రక్తదానం చేసిన టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** ఐక్యతతోనే లక్ష్యాన్ని సాధించగలం. అందుకు బహుజనులంతా సంఘటితమవ్వాలి. అంతిమ లక్ష్యాన్ని ముద్దాడాలంటే సమష్టి కృషి అవసరం. బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా జిల్లా టీఆర్పీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలోనే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వట్టె జానయ్య యాదవ్ పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం సాధించటం కోసమే టిఆర్పి ఏర్పడిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటి చేసి ఘన విజయం సాధించారని, అలాగే ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు జనరల్ స్థానంలో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై శాసనమండలిలో నిరంతరము ప్రశ్నిస్తున్నారని బహుజనులకు అండగా నిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడానికి అందరం ఐకమత్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, నాయకులు బొల్లె సైదులు, ఏషబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## "మిర్యాల" పుర పీఠం జనరల్ మహిళ

### 48 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలోని మునిసిపల్ ఎన్నికలు -2026లో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ మేయర్, మునిసిపల్ చైర్మన్ల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా జనరల్ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్ ఖరారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 48 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేశారు. 1 వార్డ్ బీసీ మహిళ, 2 వార్డ్ జనరల్ మహిళ,3 వార్డు జనరల్ మహిళ, 4వార్డు జనరల్, 5 వార్డు ఎస్టీ మహిళ, 46 వార్డు ఎస్టీ జనరల్, 7 వార్డు జనరల్ మహిళ, 8 వార్డు జనరల్, 9 వార్డు ఎస్సీ జనరల్, 10 వార్డు బీసీ మహిళ,11 వార్డు ఎస్సీ జనరల్, 12 వార్డు జనరల్ మహిళ, 13 వార్డు జనరల్, 14 వార్డు జనరల్, 15 వార్డు ఎస్సీ మహిళ, 16 వార్డు ఎస్సీ మహిళ, 17వార్డు జనరల్ మహిళ,18 వార్డు ఎస్సీ జనరల్, 19 వార్డు బీసీ జనరల్, 20 వార్డు జనరల్ మహిళ, 21 వార్డు బీసీ మహిళ, 22 వార్డు బీసీ జనరల్, 23 వార్డు బీసీ జనరల్, 24 వార్డు బీసీ మహిళ, 25 వార్డ్ ఎస్టి జనరల్, 26 వార్డ్ బీసీ జనరల్, 27 వార్డు జనరల్ మహిళ, 28 వార్డు జనరల్, 29 వార్డు జనరల్, 30 వార్డు బీసీ మహిళ, 31 వార్డు బీసీ మహిళ, 32 వార్డు జనరల్, 33 వార్డు జనరల్ మహిళ, 34 వార్డు జనరల్ మహిళ, 35 వార్డు జనరల్, 36 వార్డు బీసీ మహిళ, 37 వార్డ్ బీసీ జనరల్, 38 వార్డు జనరల్ మహిళ, 39 వార్డు జనరల్, 40 వార్డు జనరల్, 41వార్డు జనరల్ మహిళ, 42 వార్డు బీసీ మహిళ, 43 వార్డు జనరల్ మహిళ, 44 వార్డ్ జనరల్, 45 వార్డు బీసీ జనరల్, 46 వార్డు బీసీ జనరల్, 47 వార్డు బీసీ జనరల్, 48 వార్డ్ జనరల్ మహిళకు రిజర్వు అయినట్టు అధికారులు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** శనివారం రోజు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు- రేగళ్లపాడు మధ్యలో బుల్లెట్ బైక్ యాక్సిడెంట్ అయింది. ఆంధ్రప్రదేశ్ లో భీమడోలు నుంచి కొత్తగూడెం బయలుదేరిన ఇద్దరు ప్రయాణికులు ఐకా. మిథున్ సత్య (24 సంవత్సరములు, భీమడోలు మండలం గుండుగొలను గ్రామం), మరొక వ్యక్తి రాజ్ కిరణ్( కొత్తగూడెం నివాసి) ఒకే బైకు మీద కొత్తగూడెం వెళుతున్నారు. మార్గం మధ్యలో బుగ్గపాడు దాటిన తర్వాత బైకు స్కిడ్ అయ్యి పడిపోయింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) గొల్లమందల కృష్ణ, పైలెట్ రాధాకృష్ణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన మిథున్ సత్యకి అక్కడికక్కడే కట్లు గట్టి స్లింటింగ్ చేసి, మెడ పట్టి (సి. కొల్లార్) పెట్టి, ఆక్సిజన్ అందిస్తూసెలైన్ బాటిల్ పెడుతూ, ఇంజక్షన్స్ అందిస్తూ క్షతగాత్రులనుసత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి108సిబ్బందిని, బుగ్గపాడు, రేగళ్లపాడు గ్రామస్తులు ప్రయాణికులు, 108 సర్వీస్ ఖమ్మం జిల్లా మేనేజర్అవులూరిదుర్గాప్రసాద్, మూడుజిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్. నజీరుద్దీన్ అభినందించారు.

# బీసీ జనరల్‌గా షాద్ నగర్ పుర పీఠం

## జనరల్ కేటగిరిలో నేతల్లో అయోమయం..




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** జనరల్ కేటగిరిలో ఎంతోమంది ఆశలు పెట్టుకున్న చైర్మన్ పీఠం బీసీ జనరల్ కు వెళ్ళిపోగా నేతలు ఒక్కసారిగా కంగుతున్నారు. వార్డు రిజర్వేషన్ల లోనూ అంచనాలు తారుమారయ్యాయి.. దీనితో అధికార పార్టీ అయిన కాంగ్రెస్, ప్రధాన పార్టీ బీఆర్ఎస్ తో పాటు బిజెపిలలో చాలామంది అయోమయంలో పడ్డారు.. తాజాగా ప్రకటించబడిన రిజర్వేషన్లు.. అనంతరం మున్సిపాలిటీలోని పరిస్థితిని ఒక్కసారి పరిశీలించినట్లయితే.

అంతాభ్రాంతియేనా.. అన్న దేవదాసు పాటల తయారయింది ఆశావాహుల పరిస్థితి. ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ లో చైర్మన్ పీఠం మీద చాలామంది నాయకులు ఆశలు పెట్టుకున్నారు. వీళ్లల్లో ఎక్కువ శాతం జనరల్ కేటగిరీలో ఉన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ లాంటి నాయకులు చైర్మన్ పీఠాన్ని ఆశించడం జరిగింది. తీరా అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత పరిస్థితి తలకిందులైంది.. ఇక బీసీ కేటగిరిలో పురపాలిక చైర్మన్ మీద కన్ను వేసిన నాయకులు పరిస్థితి తమకు అనుకూలంగా రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే అసలు టార్గెట్ వార్డ్ రిజర్వేషన్ల దగ్గరుంది.. వార్డు రిజర్వేషన్లు కూడా తమకు అనుకూలంగా రావడం, కౌన్సిలర్ ఎన్నికల్లో విజయం సాధించడం విజయవంతంగా జరిగితేనే వీరికి చైర్మన్ పీఠం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది. ఒకవైపు అధికార పార్టీ, బీఆర్ఎస్ లో చైర్మన్ పీఠం కోసం పోటీ పడుతుండగా ఒకే పార్టీలో ముగ్గురు నలుగురు చొప్పున చైర్మన్ పీఠాన్ని ఆశించడం కొంత గందరగోళానికి గురిచేసింది. అయితే రిజర్వేషన్ల ప్రక్రియ పోటీలో ఉన్న కొంతమందిని పక్కకు నెట్టి వేయడంతో పార్టీ అగ్ర నాయకులు కొంత ఉపశమనం పొందుతున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్టీ వెంట ఉండి పార్టీకి పలు రకాలుగా సేవలు చేసి చివరి నిమిషంలో రిజర్వేషన్ తమ ఆశలకు గండి కొట్టడంతో చాలామంది నాయకులు ప్రస్తుతం నిరాశలో కూరుకు పోతున్నారు. ఏదేమైనా మున్సిపాలిటీ పరిధిలో ఆశించిన విధంగా రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో వివిధ పార్టీల నాయకులు కంగుతిన్నారు.

### వార్డుల వారీగా ఇలా..

ఇక వార్డుల విషయానికి వస్తే 1,4,11,12,13,1417,19,20,21,22,23,24,27 వార్డులు జనరల్ కేటగిరికి వెళ్లిపోయాయి. ఇక ఒకటి రెండు 2,3,7,8,9,25 వారడులు బీసీలకు కేటాయించారు. బీసీ మహిళల విషయానికి వస్తే 10, 15 10,15,16,18,28 వార్డులు కేటాయించడం జరిగింది. ఇక ఆరో వార్డు ఎస్టీ జనరల్ కు, 26వ వార్డు ఎస్సీ జనరల్ కు కేటాయించారు. ఇక జనరల్ వార్డులలో ఎన్ని మహిళలకు కేటాయించారో తేలాల్సి ఉంది. విషయం ఏమిటంటే పలు వార్డులలో జనరల్ కేటగిరి కి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఆశలు పెట్టుకోగా అవి బీసీలకు కేటాయించారు. అలాగే ఒకవేళ బీసీలకు కేటాయిస్తే తమకు అవకాశం ఉంటుంది అని ఆశించిన వారికి ఆ స్థానాన్ని జనరల్ కు కేటాయించడంతో నిరాశ మిగిలింది. ఇలా వార్డుల పరంగా కూడా చాలామంది ఆశావాహులను రిజర్వేషన్లు జల్లెడ పట్టాయి. మరి ఈ క్రమంలో పార్టీ అగ్ర నాయకులు ఎలాంటి నిర్ణయాలను తీసుకుంటారో, ఎవరిని అభ్యర్థులుగా నిలబెడతారో తేలాల్సింది. కొసమెరుపు ఏమిటంటే ఇంత కోత జరిగిన ఇంకా పార్టీల నుంచి ప్రతి వార్డుల్లో ఇద్దరు ముగ్గురు పోటీల్లోనే ఉన్నారు. అన్ని పార్టీల నేతలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

## బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకొని బీసీ యువజన సంఘం, బీసీ యూత్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం, అభ్యున్నతికి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అభినవ పూలే తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తన దాతృత్వంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థుల విద్య కోసం, పేదల వైద్యం కోసం, ఇతరత్రా కార్యక్రమాలకు అన్నా అంటే నేనున్నానంటూ స్పందించి ఆర్థిక సహాయం అందించి ఎంతో మందిని దయార్ద్ర హృదయంతో ఆదుకున్న గొప్ప మహానుభావుడన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఆర్థికంగా మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నానన్నారు. మల్లన్నకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు గడగోజు విజయ్ చారి, జిల్లా కార్యదర్శి కొడదల శంకర్, జిల్లా నాయకులు సిరికొండ రమేష్, జక్కలి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దమయంతి శృతి జన్మదిన వేడుకలు..

## పాల్గొన్న ప్రముఖులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి కుమార్తె ముద్దంగుల దమయంతి శృతి పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని తన స్వగృహం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మియాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, అడ్వైజర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్ , శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఛైర్ పర్సన్ వుయ్యూరు శ్రీదేవి గౌడ్,వైస్ ఛైర్ పర్సన్ నల్ల హేమలత రెడ్డి, సభ్యులు వుయ్యూరు రాంబాబు , నల్ల సంజీవ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా నిరుపేదలకు, మున్సిపల్ కార్మికులకు దుస్తులు, చీరలు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షుడు మాదిరెడ్డి మోహన్ రెడ్డి, కూకట్ పల్లి 121 డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, హాఫీజ్ పేట్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు బ్రహ్మానందం నాగరాజు.తదితరులు పాల్గొని ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేసినారు.

# పొనుగోడు పల్లె దావాఖానాలో ఆశా వర్కర్స్‌కు యూనిఫామ్ పంపిణీ చేసిన: సర్పంచ్ కటకం వేణు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని పల్లె దావాఖానా లో ఆశా వర్కర్లకు గ్రామ సర్పంచ్ కటకం వేణు. ఉపసర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి. ఆశ వర్కర్లకు నూతన యూనిఫార్మ్ ను అందజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలలో అనేక మైనటువంటి అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తున్న ఆశ కార్యకర్తల పట్ల సంతోషం వ్యక్తపరిచారు అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ లకు శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్ పి కె. రవళి ఏఎన్ఎం లు సునీత,రజియా బేగం మేల్ అసిస్టెంట్ కోన శ్రీనివాస్ పల్లె దవాఖాన ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## దోమల నివారణకు సొంత వాహనాలు సమకూర్చడం అభినందనీయం .. కెటిఆర్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** దోమల నివారణకు సొంత నిధులతో వాహనాలు సమకూర్చడం అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దోమల నివారణ వాహనాలను తెలంగాణ భవన్ లో కేటీఆర్ పరిశీలించారు.ప్రభుత్వం, జిహెచ్ఎంసి అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టడం లో విఫలం కావడంతో స్వంత ఖర్చులతో దోమల నివారణ వాహనాలను కొనుగోలు చేసినట్లు నరేందర్ యాదవ్. తెలిపారు. ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని పొట్ట నరేందర్ యాదవ్ దోమల నివారణ కోసం తీసుకున్న చర్యలను అభినందించించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, బొబ్బా నవతారెడ్డి, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాచార్య సంపర్క ప్రముఖ్‌గా పగుడాకుల బాలస్వామి



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ గా పగుడాకుల బాలస్వామి నియమితులయ్యారు. ఇటీవల జరిగిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో స్వామిజీల సమన్వయం కోసం ధర్మాచార్య బాధ్యతలను బాలస్వామికి అప్పగించారు. ఈ సందర్భంగా శనివారం పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సాధూ సంతులను సమన్వయం చేస్తూ.. ధర్మ రక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. మఠాలు, పీఠాలు, స్వామిజీల ఆశ్రమాలు, దేవాలయాల కేంద్రంగా హిందుత్వం సజీవంగా ముందుకు సాగేలా పనిచేస్తామన్నారు. కులాల మధ్య అంతరాలను చెరిపి, హిందూ సమాజమంతా ఒకటేనన్న భావన తీసుకువస్తామన్నారు. స్వామిజీల కేంద్రంగా హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడతామన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని సమాజానికి తెలియజేసి, ధర్మ వ్యాప్తి కోసం నిరంతరం పనిచేస్తామని వివరించారు. తెలిసీ తెలియక మతం మారిన వారిని తిరిగి స్వధర్మం లోకి తీసుకువస్తామని చెప్పారు. సాధూసంతుల మార్గదర్శనంలో ధార్మిక సదస్సులు ఏర్పాటు చేసి, హిందూ సమాజాన్ని సంఘటితం చేస్తామన్నారు. దేవాలయాలపై, సాధూసంతులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పోరాటం చేస్తామని బాలస్వామి అన్నారు. హిందుత్వం బలపడితేనే భారతదేశం నిలబడుతుందని.. ప్రతి హిందువు సంఘటితం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.

బౌద్ధ, జైన, సిక్కు తదితర ధర్మాలకు చెందిన వారిని కూడా సమన్వయం చేస్తూ.. ధర్మ కార్యంలో ముందుకు సాగుతామని ఆయన అన్నారు.

# ప్రశ్నించే గొంతులకు పట్టం కట్టండి



### కలిసొచ్చే లౌకిక శక్తులతో కలిసి ఎన్నికల్లో పోటీ

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ లో పోరాటం చేస్తారని, వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గంపై ఒత్తిడి తీసుకువచ్చి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా సుపరిపాలన కమ్యూనిస్టులు అందిస్తారని అన్నారు.గతంలో సిపిఎం తరపున ఎన్నికైన కౌన్సిలర్ లు నీతిగా,నిజాయితీగా పాలన కొనసాగించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కలిసివచ్చే లౌకిక పార్టీలను కలుపుకొని 5 మున్సిపాలిటీలలో పోటీ చేస్తామన్నారు.పార్టీ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగార్జునపు పాండు, మట్టిపెల్లి సైదులు,చెరుకు ఏకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లిలో కవలకుమారుల మృతిని తట్టుకోలేక దంపతుల ఆత్మహత్య



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని మిట్టపల్లిలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది.మిట్టపల్లికి చెందిన గుత్తికొండ వినోద్ కుమార్ ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో ఆయన ఇద్దరు కవల కుమారులు మృతి చెందడంతో, వారి మృతిని తట్టుకోలేక భార్య రేవతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలతో తీవ్ర మనస్తాపానికి గురైన భర్త గుత్తికొండ వినోద్ కుమార్ (36) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 7న ఉరేసుకున్న అతడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.గత ఏడాది ఏప్రిల్ 28న జరిగిన ప్రమాదంలో కవల కుమారులు వరుణ్, తరుణ్ మృతి చెందగా, ఈ నెల 1న భార్య రేవతి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన రైల్వే సంఘ్ నేతలు



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నెల 20వ తేదీన రైల్వే విశ్రాంత సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు, నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను కూడా అందజేశారు.సంఘ్ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైల్వే సంఘ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు నాగేష్,కుమారస్వామి,భాస్కర్,ఉప కార్యదర్శిలు దేవదాస్,బాబూరాజ్,ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్ల ఖరారు

**లాటరీ ద్వారా రిజర్వేషన్లు ఖరారు చేసిన కలెక్టర్**

**మూడు మున్సిపాలిటీలకు మహిళా రిజర్వేషన్ల కు ఆమోదం**

**అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు త్వరలో ఎన్నికలు**






**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లోని మున్సిపల్ ఎన్నికలకు మహిళా రిజర్వేషన్లను లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ మను చౌదరి ఖరారు చేశారు. త్వరలో జరుగబోయే ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశమయ్యారు. ఎల్లంపేట్ మున్సిపల్ కు 24 వార్డ్ లు, మూడుచింతలపల్లి మున్సిపల్ కు 24 వార్డ్ లు, అలియాబాద్ మున్సిపల్ కు 20 వార్డులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను ప్రణాళికా శాఖ ఆమోదించిన సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, పొలిటికల్, కాస్ట్ సర్వే, 2024 ననుసరించి లాటరీ పద్ధతిన రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్ మను చౌదరి ప్రకటించారు. అదేవిదంగా ఇందుకు సంబంధినీచిన గజిట్ ని విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్లు స్వామి, పవన్ కుమార్, చంద్రశేఖర్, సంబంధిత సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ ఎన్నికలకు చైర్మన్ రిజర్వేషన్లు ఖరారు**

మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు అలియాబాద్, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల చైర్మన్ ల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కు జనరల్ మహిళ, ఎల్లంపేట్ మున్సిపల్ చైర్మన్ కు ఎస్టీ మహిళా, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ కు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లు ఖరారు అయ్యాయి. ఈ మూడు మున్సిపాలిటీలకు వచ్చె నెలలో ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మరో 2, 3 రోజుల్లో ఎన్నికల నొటిఫికేషన్ వచ్చే అవకాశం ?ందని సమాచారం.

**అలియాబాద్ మున్సిపాలిటీ కి వార్డుల వారిగ రిజర్వేషన్‌లు**

అలియాబాద్ మున్సిపాలిటీ లో 20 వార్డులకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు తుర్కపల్లి ఎస్టి జనరల్, 2వ వార్డు తుర్కపల్లి బీసీ మహిళ, 3వ వార్డు తుర్కపల్లి బీసీ జనరల్, 4వ వార్డు తుర్కపల్లి జనరల్ మహిళ, 5వ వార్డు లాల్ గడి మలక్ పేట్ జనరల్ మహిళ, 6వ వార్డు లాల్ గడి మలక్ పేట్ ఎస్సి జనరల్, 7వ వార్డు అలియాబాద్ ఎస్సీ జనరల్, 8వ వార్డు అలియాబాద్ జనరల్ మహిళ, 9వ వార్డు అలియాబాద్ జనరల్ మహిళ, 10వ వార్డు మజీద్ పూర్ జనరల్ మహిళ, 11వ వార్డు మజీద్ పూర్ జనరల్, 12వ వార్డు యాడారం జనరల్, 13వ వార్డు మురహరిపల్లి జనరల్, 14వ వార్డు తాత్ గడి మలక్ పేట్ ఎస్సీ మహిళ, 15వ వార్డు లాల్ గడి మలక్ పేట్ బీసీ మహిళ, 16వ వార్డు లాల్ గడి మలక్ పేట్ జనరల్, మహిళ, 17వ వార్డు అలియాబాద్ జనరల్, 18వ వార్డు అలియాబాద్ బీసీ జనరల్, 19వ వార్డు అలియాబాద్ బీసీ జనరల్, 20వ వార్డు అలియాబాద్ బీసీ జనరల్ గా రిజర్వేషన్ లు ఖరారు చేశారు.

**మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కి వార్డుల వారిగ రిజర్వేషన్‌లు**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 24 వార్డులకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కు అనంతారం జనరల్, 2వ వార్డు నారాయణపూర్, పోతారం జనరల్ మహిళ, 3వ వార్డు లక్ష్మాపూర్ జనరల్ మహిళ, 4వ వార్డు మూడుచింతలపల్లి ఎస్సి జనరల్, 5వ వార్డు లక్ష్మాపూర్ జనరల్ మహిళ, 6వ వార్డు మూడుచింతలపల్లి బీసీ జనరల్, 7వ వార్డు లింగాపూర్ తండా, నాగిశెట్టిపల్లి ఎస్టీ జనరల్, 8వ వార్డు ఉద్దెమర్రి బీసీ మహిళ, 9వ వార్డు ఉద్దెమర్రి జనరల్ మహిళ, 10వ వార్డు కేశ్వాపూర్ జనరల్, 11వ వార్డు పొన్నాల్ ఎస్సీ జనరల్, 12వ వార్డు పొన్నాల్ బీసీ మహిళ, 13వ వార్డు జగ్గంగూడ జనరల్, 14వ వార్డు జగ్గంగూడ జనరల్, 15వ వార్డు జనరల్ మహిళ, 16వ వార్డు కొల్తూర్ జనరల్ మహిళ, 17వ వార్డు కొల్తూర్ జనరల్ మహిళ, 18వ వార్డు కొల్తూర్ ఎస్సీ మహిళ, 19వ వార్డు కొల్తూర్ ఎస్సి జనరల్, 20వ వార్డు కేశవరం బీసీ జనరల్, 21వ వార్డు ఉద్దెమర్రి ఎస్సీ మహిళ, 22వ వార్డు ఆద్రాస్ పల్లి జనరల్, 23వ వార్డు ఆద్రాస్ పల్లి బీసీ జనరల్, 24వ వార్డు కేశవర్ బీసీ మహిళ గా రిజర్వేషన్ ఖరారు చేశారు.

**ఎల్లంపేట్ మున్సిపాలిటీ కి వార్డుల వారిగ రిజర్వేషన్‌లు**

ఎల్లంపేట్ మున్సిపాలిటీ 24 వార్డులకు రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు. ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు రావల్ కోల్ జనరల్ మహిళ, 2వ వార్డు రావల్ కోల్ ఎస్టీ జనరల్, 3వ వార్డు రావల్ కోల్ జనరల్ మహిళ, 4వ వార్డు రాజబొల్లారం తండా ఎస్టీ జనరల్, 5వ వార్డు ఘనపూర్ ఎస్టీ మహిళ, 6వ వార్డు రాజబొల్లారం జనరల్ మహిళ, 7వ వార్డు రావల్ కోల్ ఎస్సీ జనరల్, 8వ వార్డు రావల్ కోల్, సైదోనిగడ్డ తండా ఎస్టీ మహిళ, 9వ వార్డు సోమారం, సైదోనిగడ్డ తండా ఎస్టీ జనరల్, 10వ వార్డు ఎల్లంపేట్ జనరల్ మహిళ, 11వ వార్డు ఎల్లంపేట్, డబిల్ పూర్ జనరల్ మహిళ, 12వ వార్డు డబిల్ పూర్ ఎస్సీ మహిళ, 13వ వార్డు డబిల్ పూర్ జనరల్, 14వ వార్డు డబిల్ పూర్ జనరల్, 15వ వార్డు లింగాపూర్ జనరల్, 16వ వార్డు నూతన్ కల్ జనరల్, 17వ వార్డు శ్రీరంగవరం బీసీ జనరల్, 18వ శ్రీరంగవరం వార్డు బీసీ జనరల్, 19వ వార్డు బండమాదారం జనరల్ మహిళ, 20వ శ్రీరంగవరం వార్డు ఎస్సీ మహిళ, 21వ వార్డు నూతన్ కల్, శ్రీరంగవరం ఎస్సీ జనరల్, 22వ వార్డు మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి, నూతన్ కల్ జనరల్ మహిళ, 23వ వార్డు డబిల్ పూర్ జనరల్, 24వ వార్డు ఎల్లంపేట్ బీసీ మహిళ గా రిజర్వేషన్ ఖరారు చేశారు.

## హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా, సిపిఐ వందేళ్ల ముగింపు సభను జయప్రదం చేయండి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండామాత్రమేననిఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేమురాంబాబు అన్నారు. కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో జరిగిన కార్మికుల సమావేశం లో వేము రాంబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కులు సంక్షేమం కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. నిరంతరం వారి వెంట ఉంటూ వారికి వేతనాలు సంక్షేమం కోసం జీవోలు జీతాల పెరుగుదల బీమా తదితర సంక్షేమాల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా అని వివరించారు. శ్రమకు తగిన వేతనం లభించేలా దసలవారీ ఆందోళనలకుకమ్యూనిస్టు పార్టీలు సిద్ధమవుతున్నాయని అనేక పోరాటాలు చేస్తున్నాయని వారు అన్నారు.పలు రంగాలలో పనిచేస్తున్న వారందరికీ అండగా ఉంటున్నది సిపిఐ, ఏఐటీయూసీ అని అన్నారు. ఆదివారం జరిగే సిపిఐ వందేళ్ళ ముగింపు సభను కార్మికులు కర్షకులు జయప్రదం చేయాలని కోరారు .శనివారం జరిగిన ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు పలు రంగాలలో పనిచేస్తున్న పాఠశాల స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపాలిటీ కార్మికులు, ఓడల కృష్ణమూర్తి, వజీర్ మియా,పాగా సత్యవతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య పథకంపై దుష్ప్రచారం మానుకోవాలి



**వనపర్తి,అక్షిత ప్రతినిధి :** ధూప దీప నైవేద్య పథకంతో పాటు అర్చకులపై పలువురు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని వనపర్తి జిల్లా అధ్యక్షులు పీ.వీ లక్ష్మీకాంతచార్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరుట్ల మాధవమూర్తి శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కొందరు అర్చకులు పెద్దమనుషులుగా ప్రచారం చేసుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయంపై పెత్తనం చేస్తున్నారని అన్నారు. నిరంతరం వారి పబ్బం గడుపుకోవడం కొరకు ధూప దీప నైవేద్య పథకంపై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నదని ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. అర్చక సంఘంపై అధ్యక్ష కార్యవర్గంపై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం అంతే దురుసుగా ప్రవర్తిస్తుందని హెచ్చరించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ.శే గంగు భానుమూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందన తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

# 21న డివిజన్ల స్థాయిలో టాలెంట్ టెస్ట్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ జిల్లా విద్యాధికారి బి.బిక్షపతి ఆదేశానుసారం జిల్లాలోని మూడు డివిజనల్ కేంద్రాల్లో ఈ నెల 21న సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు నల్లమేకల వెంకయ్య ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి కోటయ్య తెలిపారు. మిర్యాలగూడ



డివిజన్ స్థాయి ప్రతిభ పాటవ పరీక్షలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బఖాల్వాడలో, దేవరకొండ డివిజన్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, నల్లగొండ డివిజన్ డైట్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాసరెడ్డి, మంజుల, వంగాల ప్రభాకర్రెడ్డి కిరణ్, ఎండి.రహీం, సత్యనారాయణ, లింగయ్య పాల్గొన్నారు.

## సర్పంచులకు శిక్షణ తరగతులు

**గుండాల/అక్షిత న్యూస్ :** తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హనుమంతరావు తెలిపారు. ఈ శిక్షణలు స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్, జలాల్పూర్ (గ్రా), భూదాన్ పోచంపల్లి మండలంలో బ్యాచ్‌లుగా నిర్వహించబడతాయని, కేటాయించిన తేదీల్లో సంబంధిత సర్పంచులు తప్పనిసరిగా హాజరై శిక్షణను విజయవంతం చేయాలని ఆయన కోరారు.జనవరి 19 నుండి ఫిబ్రవరి 28 వరకు వివిధ మండలాలకు చెందిన సర్పంచులకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నేడు సత్తుపల్లిలో యన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు అనగా 18.01.2026 న సత్తుపల్లి మెయిన్ రోడ్డు (మున్సిపాలిటీ కార్యాలయం వద్ద) నందు గల నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడబడుతుందని, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము అని తెలుగు దేశం పార్టీ కార్యాలయం మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## హరితహారం నర్సరీ మొక్కల పెంపకం

**వేమూరి సత్య నా రాయణ**



**అక్షిత న్యూస్ మునగాల:** నరసింహపురంలో హరితహారం నర్సరీ మొక్కల పెంపకం పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ నేడు మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో. హరితహారం లో భాగంగా 2025 –2026 సంవత్సరం మొక్కల పెంపకం . బ్యాగ్ ఫిల్లింగ్ పనులు ప్రారంభించి. మాట్లాడిన గ్రామ సర్పంచి వేమూరి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం చేపట్టే. ప్రజలకు గ్రామాలకు ఉపయోగపడే ఏ పనినైనా పూర్తిస్థాయిలో. నిర్వహించి పూర్తి చేస్తామని.అలాగే ప్రస్తుతం హరితహారం లో బాగంగా నర్సరీ మొక్కల పెంపకానికి.శ్రీకారం చుట్టడం జరిగిందని అలాగే ప్రతి ఒక్కరు తమ పరిసరాలలో పండ్ల మొక్కలను పెంచుకోవాలని ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని సంరక్షించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. పచ్చిపాల వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ ముత్తయ్య ఉపాధి కూలీలు వన సేవకురాలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### స్వంత నిధులతో ఎం.ఎ నగర్‌లో

# స్ట్రీట్ లైట్స్ వేయించిన రామప్రభు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం. ఎ నగర్ కాలనీలో గత వారం ముగ్గుల పోటీ సందర్భంగా కాలనీలో పర్యటించిన అట్టేపల్లి రామప్రభు స్థానికులు తమసమస్యలను విన్నవించుకున్నారు. గత ఏడాది కాలంగా కాలనీలో తగిన సంఖ్యలో స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల రాత్రి వేళ చీకటిలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.ఈ సమస్యను జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఎటువంటి స్పందన రాలేదని, కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు కూడా పది రోజులకే పనిచేయకపోవడం విచారకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల కాలనీలో పాములు, క్రిమి కీటకాల సంచారం పెరిగిందని, మహిళలు మరియు చిన్నపిల్లలు రాత్రి బయటకు రావడంలో భయాందోళనకు గురవుతున్నారని వివరించారు.



స్థానికుల విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన అట్టేపల్లి రామప్రభు తన స్వంత నిధులతో కాలనీలో అవసరమైన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించారు. నిన్న స్ట్రీట్ లైట్లు వెలుగుతున్న సందర్భంగా కాలనీ వాసులు రామప్రభును ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా ఇంకా కొన్ని ప్రాంతాల్లో అదనంగా స్ట్రీట్ లైట్లు అవసరమని స్థానికులు కోరగా, వాటిని కూడా త్వరలో ఏర్పాటు చేయిస్తామని రామప్రభు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించిన ఆయన స్పందనకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల్లో నుంచే వచ్చిన నాయకుడిగా రామప్రభు కి మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.

## బంజరుపల్లి గ్రామంలో నిఘా నేత్రం

**5 సీసీ కెమెరాలను ప్రారంభించిన హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం హుస్నాబాద్ మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 5 సీసీ కెమెరాలను హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థుల్లో భయం ఉంటుందని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం పోలీసులకు సులభతరమవుతుందని తెలిపారు. సొంత ఖర్చుతో కెమెరాలు ఏర్పాటు చేసుకున్న బంజరుపల్లి గ్రామస్తులను ఆయన అభినందించారు. ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీసీ కెమెరాలు అనేవి "వంద మంది పోలీసులతో సమానం" అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు ప్రవేశ మార్గాల్లో ఈ కెమెరాలను అమర్చడం వల్ల 24 గంటల నిఘా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** సీఎం కప్ 2025 – 26 సీజన్ 2 క్రీడాజ్యోతి(టార్చ్ ర్యాలీ)ర్యాలీని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో స్వరూప పచ్చజెండా ఊపి క్రీడాజ్యోతి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవోమాట్లాడుతూ..జగిత్యాల జిల్లాలోనే కొడిమ్యాల మండలం నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలుపుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామస్థాయి పోటీలు జనవరి 17 నుండి 22 వరకు, మండలస్థాయి పోటీలు జనవరి 28 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సందేహాల నివృత్తికి ఎజిఎఫ్ మండల కార్యదర్శి బి. రాజమల్లయ్య 9441431287 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, ఎంపీడీవో ఇ.స్వరూప, ఎంఈవో అయిత శ్రీనివాస్, ఎస్ఐ ఎస్.సందీప్, హెచ్ఎం ఎ.విజయేందిర, ఎస్జీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి లక్ష్మీరాంనాయక్, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, మల్లయ్య, గంగాజల, ప్రదీప్, సీనియర్ క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్, మోత్కుల కృష్ణంరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.